నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మే 19 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో మంగళ వారం విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని ఆపరేషన్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వడ్డేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మైత్రి నగర్, డాక్టర్స్ కాలనీ, ప్రణయ్ భాస్కర్ కాలనీ, కేఎన్ఆర్ అపార్ట్‌మెంట్స్ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొ న్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరిం చాలని కోరారు.

22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, మే 19 : ఇంటర్ అడ్వాన్స్డ్ పరీక్షలను ఈనెల 22 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్లు డీఐఈవో గోపాల్ తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 33 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 6, ప్రభుత్వ సెక్టార్ జూనియర్ కాలేజీలు(టీఎస్ డబ్ల్యూఆర్జేసీ, ఎంఎస్‌జేసీ, కేజీబీవీజేసీ) 3, ప్రైవేట్ జూనియర్ కాలేజీలు 24 ఉన్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 17516 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో జనరల్ 11681, వొకేషనల్ 382 మొత్తం 12063 మంది, సెకండియర్‌లో జనరల్ 5249, వొకేషనల్ 204 కలిపి మొత్తం 5453 మంది ఉన్నట్లు వివరించారు. 33 మంది చీఫ్ సూపరింటెం డెంట్స్, 33 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీ సర్స్, 24 మంది అడిషనల్ చీఫ్ సూపరిం టెండెంట్స్, 14 మంది కస్టోడియన్స్, రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ బృందాలు, 2 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కేజీబీవీలో ముగిసిన సమ్మర్ క్యాంపు

కమలాపూర్, మే 19 : మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో వేసవి క్యాంపులు సోమవారంతో ముగిసి నట్లు ప్రత్యేకాధికారి అర్చన తెలిపారు. జిల్లా లోని తొమ్మిది కేజీబీవీ విద్యాలయాల నుండి 96 మంది విద్యార్థులు ఈ క్యాంపులో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. విద్యా ర్థులకు స్పోకెన్ ఇంగ్లిష్, పెయింటింగ్, డ్యాన్స్, యోగా, క్రీడల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ డైరె క్టర్ రాజీవ్, సీఈవో సునీత, కెజీబీవీ విద్యా లయాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

ధర్మసాగర్, మే 19 : మండలంలోని జానకీపురానికి చెందిన కుర్సపల్లి మల్లయ్య (65) సోమవారం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శించారు. మల్లయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌బుక్ పోయినది

నేను, దారావత్ కిషన్ S/o మోతిరామ్, వయస్సు: 46 సం।।లు, R/o గ్రా।। మేకలగట్టు, మం।। రఘునాథపల్లి, జి।। జనగామ. మా యొక్క ఎ.3-02 గుంటల వ్యవసాయ భూమి పట్టా పాస్ బుక్ నెం. T23110010170 గలది నేను తేది. 1-05-2025 రోజున మేకలగట్టు నుండి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ రఘునాథపల్లి బ్రాంచికి పని నిమిత్తం బైక్‌పై వెళుతుండగా పోయినది. దొరికినవారు దయచేసి సంప్రదించగలరు: సెల్: 8790649467.

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336372

HOUSE FOR SALE

★South East H.No. 35-1-43, 190 Sq.yds. Near Gopalpur Krishnaveni Talent School. Contact Cell: 9908865582.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135 MULUGU
9182777135 MAHABUBABAD
9182777557 JANGAON
9182777565

గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- వివిధ సమస్యలపై 86 వినతులు

కలెక్టరేట్‌లో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, మే 19 : ప్రతి సోమవారం కలెక్ట రేట్‌లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తు లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా నలుమూ లల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఆమె వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 86 వినతులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎక్కువగా రెవెన్యూ పరమైన సమస్యలు ఉన్నాయి. జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో సమస్య లపై 30, హనుమకొండ ఆర్డీవో ఆఫీసువి 10, జీడ బ్ల్యూఎంసీవి 7, ఎంపీడీవో ఆఫీసులవి 5, వ్యవ సాయ శాఖవి 4, డీఎంహెచ్‌వోవి 3, డీపీవోవి 3తో పాటు మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సీపీవో సత్యనారాయణరెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమాధికారి జయంతి, గ్రేటర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్డీవో నారాయణ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం జాబితాలో పేర్లు చేర్చాలి

నిజమైన లబ్ధిదారులైన తమను డబుల్ బెడ్ రూం ఎంపిక జాబితాలో చేర్చాలని నగరంలోని జితేందర్ నగర్ కాలనీకి చెందిన మహిళలు సోమవారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి మొర పెట్టుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా తమకు డబుల్ బెడ్ రూంలు ఇస్తానని హామీ ఇచ్చారని, అందులో భాగంగా అధికారులు సర్వే చేసి, మేము వేసుకున్న గుడిసెలు తీసివేస్తే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పడంతో ఖాళీ చేశామని తెలిపారు. ఈ క్రమంలో కొందరు కుడా స్థలంలో గుడిసెలు వేసు కోగా, మరికొందరు కిరాయి ఇండ్లలో ఉంటున్నారని పేర్కొన్నారు. అప్పటి నుంచి తాము ఎంతో ఆశతో డబుల్ బెడ్ రూం వస్తుందని ఎదురుచూస్తున్నామ న్నారు. కానీ, ఇటీవల కొందరు పెద్ద మనుషుల పెత్త నంతో జాబితాలో కొత్తవారి పేర్లు చేర్చుతూ పాతవా ళ్లమైన మాకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ప్రస్తుతం సర్వే చేస్తుండగా ఎక్కడి నుంచి వచ్చి జితేం దర్‌నగర్ వాసులమంటూ ఇక్కడ ఫొటోలు దిగుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాబితాలో మా పేర్లు లేకుండా పోయాయని, పక్కాగా సర్వే నిర్వహించి అర్హులకు మాత్రమే డబుల్ బెడ్ రూంలు కేటాయిం చాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కుర్సపల్లి జయ, పెండెల కల్పన, మేకల రజిని, జన్ను ప్రవంతి, చెడిపల్లి నిర్మల, దామెర శైలజ, కుర్సపెల్లి అనిత, బొమ్మకంటి మమత, నద్దునూరి సునిత, రావారపు వరలక్ష్మి, జన్ను వంశీకృష్ణ, చిలుక ప్రవంతి, కుర్సపెల్లి కల్పన తదితరులు ఉన్నారు.

సుందరయ్య ఆశయ సాధనకు పోరాడాలి

న్యూశాయంపేట/హనుమకొండ చౌరస్తా/ఎల్కతుర్తి/హసన్‌పర్తి/ ఐన వోలు, మే 19 : సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆర్థిక, సామా జిక అసమానతలు లేని సమాజ స్థాపన కోసం అందరూ ఐక్యంగా పోరాడా లని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం చుక్కయ్య పిలుపునిచ్చారు. కమ్యూ నిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను న్యూశాయం పేట సుర్జీత్ నగర్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చుక్కయ్య పాల్గొని సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, కాకతీయ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగంలో అఖిలభారత విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎల్కతుర్తిలోని సుందరయ్య భవన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబాల స్వరూప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు తదితరులు పాల్గొన్నారు. హసన్‌పర్తిలో సీపీఎం మండల కార్య దర్శి జీ రాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్‌రెడ్డి పాల్గొని సుందరయ్యకు నివాళులర్పించారు. ఐనవోలు మండ లంలోని వెంకటాపురంలో సీపీఎం నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రైలులో తప్పిపోయిన ప్రయాణికురాలు

మంచిర్యాల నుంచి కాజీపేటకు జీరో ఎఫ్ఐఆర్ బదిలీ

అలీనా ఫిర్దోస్

కాజీపేట, మే 19 : సిర్పూర్ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ ప్రయాణికురాలు తప్పిపోవడంతో బంధువుల ఫిర్యాదు మేరకు మంచిర్యాల జీఆర్పీ స్టేషన్‌లో జీరో ఎఫ్ ఐఆర్ నమోదు చేసి, కాజీపేట జీఆర్పీకి బదిలీ చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. కాజీపేట జీఆర్పీ సీఐ నరేశ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రా బాద్ నుంచి కాగజ్‌నగర్‌కు వెళ్లే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలులో మతిస్థిమితం సరిగా లేని అలీనా ఫిర్దోస్(20) బంధువులతో కలిసి ఆదివారం సికింద్రాబాద్ నుంచి బయలు దేరింది. సదరు యువతి స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్ వరకు బంధువులతోనే కలిసి ఉందని, తర్వాత నుంచి అలీనా పీర్దోస్ కనిపించక పోవడంతో బందువులంతా రైలులో వెతికారు. ఆచూకీ ఎంతకూ తెలియక పోవడంతో ఆదివారం మంచిర్యాల జీఆర్పీలో ఫిర్యాదు చేశారు. దీంతో మంచిర్యాల రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాజీపేట జీఆర్పీకి బదిలీ చేసినట్లు సీఐ వెల్లడించారు. తప్పిపో యిన అమ్మాయి ఎవరికైనా కనిపిస్తే కాజీపేట జీఆర్పీ సీఐ, పోలీసులు, లేదా 8712658578, 8712568497లో సమాచారం ఇవ్వాలని కోరారు.

వివాహిత ఆత్మహత్య

కోమల(ఫైల్)

ధర్మసాగర్/వేలేరు, మే 19 : భర్తతో గొడవ పడి వివా హిత ఆత్మహత్య చేసుకున్న ఘటన వేలేరు మండలం మల్లికుదుర్ల పరిధి కుమ్మరిగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం కుమ్మరిగూడే నికి చెందిన మారుపాక కోమల(45) తన వ్యవసాయ బావి వద్దకు రోజువారీగా సోమవారం వెళ్లి పని చేస్తు న్నది. ఆమె భర్త కొటేశం వచ్చి తాను చెప్పిన పని చేయ కుండా ఇక్కడ ఏం చేస్తున్నావంటూ ఆమెను బూతులు తిడుతూ కొట్టాడు. దీంతో మనస్తాపం చెందిన కోమల బావి వద్దనే ఉన్న పురుగుల మందు తాగింది. గమనించిన భర్త కోటేశం చుట్టు పక్కల వారిని పిలిచి చికిత్స నిమిత్తం దవాఖానకు తరలిస్తూండగా మార్గ మధ్యలోనే మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉంది. మృతురాలి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 45 మందికి జరిమానా

సుబేదారి, మే 19 : హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 45 మందికి రూ.41వేల జరిమానా విధిం చినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జీ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన తొమ్మిది మందికి రూ.4500 జరి మానా విధించామని పేర్కొన్నారు.

దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో, సూపరింటెండెంట్

నయీంనగర్, మే 19 : ప్రభుత్వ దవాఖానల్లో గర్భిణుల నమోదు పెంచి, ప్రసవాలు జరి గేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూపరింటెం డెంట్ డాక్టర్ విజయ లక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య సూచించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి దవా ఖానలో సోమవారం గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా డాక్టర్లు, ఆశలు, ఏఎన్ఎంలకు, జీఎంహెచ్ సిబ్బందికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్‌కు ముగ్గురు మహిళా పబ్లిక్ హెల్త్ అధికారులను డిప్యూటేషన్ చేసినట్లు డీఎంహెచ్‌వో తెలి పారు. ప్రతి గర్భిణి మొదటి, రెండో చెకప్‌లు సంబంధిత పీహెచ్‌సీ డాక్టర్ల వద్ద చేసుకోవాలన్నారు. మూడు, నాలుగో చెకప్‌లు సంబంధిత టార్గ్ ఫెసిట లిటీ జీఎంహెచ్ హనుమకొండలో చేయించుకోవాలని సూచించారు. హను మకొండ జిల్లాకు సంబంధించిన గర్భిణుల రిజిస్ట్రేషన్ నంబర్, ఫోన్ నంబర్ తీసుకుని వారిని తప్పని సరిగా చెకప్‌కు వచ్చేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, పీహెచ్ఎన్‌లు లీల, సుందరి, హెచ్ఈవో రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థినికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నయీంనగర్, మే 19 : పడ్డేపల్లికి చెందిన పేద విద్యా ర్థిని కోమల్ల భవ్యశ్రీకి కళా శాల లైబ్రరీ ఫీజు నిమిత్తం విద్యా ఫౌండేషన్ సభ్యురా లు లక్ష్మి సోమవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ మాట్లాడుతూ విద్యార్థిని ఆర్థిక పరిస్థితిని గమనించి ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. భవిష్య త్‌లో కూడా ఆమెకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో నరేం దర్, లీల, నర్సింగరావు, అనిత, కృష్ణ, రమేశ్, వసంత పాల్గొన్నారు.

నగర ప్రజల వినతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మే 19 : గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చిన వినతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, పరిష్కరించాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కార్యాల యంలో ఆమె గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్థానిక సమస్యలను బాధి తులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కాలనీల్లో మౌలిక వసుతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెలూల్‌కు 250 మీటర్ల దూరం తర్వాత మరో సెలూన్ పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. 2వ డివిజన్ పెగడపల్లిలో గుడిసెలు వేసుకొని 200 కుటుంబాలు నివ సిస్తున్నాయని, వాటికి ఇంటి నెంబర్లు కేటాయించాలని గుడిసెవా సులు కోరారు. హంటర్ రోడ్డులోని సర్వే నెంబర్ 108,109లో పార్కు స్థలాన్ని ప్లాట్ చేసి, విక్రయించారని, దాన్ని పరిరక్షించాలని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కాగా, గ్రీవెన్స్‌లో 99 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 56, ఇంజనీరింగ్ విభాగం 14, ప్రజారోగ్య విభాగం 14, పన్నుల విభాగం 7, తాగునీటి సరఫరావి ఆరు ఉన్నాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సీఎంహె చ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్‌వోలు రమేశ్, లక్ష్మారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలి

ఇన్నర్ రింగ్‌రోడ్డు పనుల్లో వేగం పెంచాలని కుడా వైస్ చైర్మన్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, అధికారులతో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్డు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాయుడు పెట్రోల్ పంపు, వరంగల్ కోట, చింతల్, గొర్రెకుంట, ఎను మాముల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాల న్నారు. నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆమె వెంట కుడా ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి, ఈఈ భీమ్‌రావు తది తరులు ఉన్నారు.

బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు

సీడీఎంఏ టీకే శ్రీదేవి

వరంగల్, మే 19 : గ్రేటర్ పరిధిలో బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు సీడీఎంఏ టీకే శ్రీదేవి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా బల్దియా నుంచి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని, గ్రేటర్‌లో పరిశుభ్రతను మెరు గుపర్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రోజు 20 మెట్రిక్ టన్నుల మున్సిపల్ ఆర్గానిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీ సైకిలింగ్ చేసి, బయో గ్యాస్ ప్లాంట్‌కు తర లించాలని సూచించారు. ఈ ప్లాంట్‌లో వేస్ట్ టూ ఎనర్జీ చేస్తారని వివరించారు. పీపీపీ పద్ధతిలో ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. పర్యావ రణానికి అనుగుణంగా 20 కిలోమీటర్ల గ్రీన్ బఫర్ జోన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ మాధవీ లత పాల్గొన్నారు.

జిల్లాలో క్రికెట్ స్టేడియానికి ముందడుగు

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

హనుమకొండ చౌరస్తా, మే 19 : వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియం ఆవశ్యకత ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చి ముందడుగు పడనున్నట్లు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తెలిపారు. అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో భాగంగా రెడ్డిపురంలో జరిగిన హనుమకొండ-భూపాలపల్లి మధ్య ప్రారంభ లీగ్ మ్యాచ్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి ముఖ్యమంత్రితో కుడా పరిధిలో స్టేడియం గురించి వివరించగా, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరుపున ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి విన్నవించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించి వారు వెంటనే సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సారయ్య తెలిపారు. రేవంత్‌రెడ్డి త్వరలో జిల్లాలో క్రికెట్ స్టేడియంపై ప్రకటన చేయనున్నారని తెలిపారు. కాగా మొగిలిచర్ల మైదా నంలో జనగామ-ములుగు మధ్య, వంగాలపల్లి మైదానంలో వరంగల్-మహబూ బాబాద్ మధ్య లీగ్ మ్యాచ్‌లు జరిగినట్లు వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్య దర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పెద్ది ప్రవీణ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సదాశివ్, తోట రాము, సంయుక్త కార్యదర్శి ఉపేందర్ పాల్గొన్నారు.

డీసీసీబీలో మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం

హనుమకొండ, మే 19: వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యా లయంలో సోమవారం మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావే శంలో పాల్గొన్న రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆర్థిక లావాదేవీలు, టర్నోవర్స్, జిల్లాలోని డీసీసీ బ్యాంకుల పని తీరు, పురోగతి, రుణాల మంజూరు, 2024-25 ఆడిట్ పురోగతిని పరిశీలించి, సలహాలు సూచ నలు ఇచ్చారు. అనంతరం డీసీసీబీకి ఐఎస్‌వో సర్టిఫికెట్ వచ్చిన సందర్భంగా బ్యాంకు యూనియన్ నాయకులు చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్లు హరిప్రసాద్, జగన్ మోహన్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మాడుగుల రమేశ్, దొంగల రమేశ్, గోపాల్ రావు, యాదగిరిరెడ్డి, నర్సింగ రావు, శ్రీనివాస్, రవిరాజు, ప్రొఫెషనల్స్ డైరెక్టర్ నరేందర్, ప్రదీప్ చందర్, డీసీవో సంజీవ రెడ్డి, నాబార్డ్ డీడీఎం చంద్రశే ఖర్, సీఈవో వజీర్ సుల్తాన్, జీఎం పద్మావతి, టీజీ క్యాబ్ జీఎం సుజాత, డీజీఎం అశోక్, ఏజీఏం రాజు, మేనేజర్ నిహారిక, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

శాటిలైట్ షెడ్‌ను నంబర్ వన్‌గా నిలపాలి

టీఆర్డీ ట్రాక్ మిషన్ ఏడీఈఎన్ నర్సింహారావు

కాజీపేట, మే 19 : సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోనే కాజీపేట రైల్వే శాటిలైట్ షెడ్‌ను నంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేయాలని టీఆర్డీ ట్రాక్ మిషన్ ఏడీఈఎన్ ఎం నర్సింహారావు కార్మికులకు పిలుపు ని చ్చారు. కాజీపేట రైల్వే సబ్ డివిజన్ టీఆర్డీ ట్రాక్ మిషన్ ఏడీఈఎన్‌గా బాధ్యతలు స్వీకరించిన నర్సిం హారావుకు సోమవారం షెడ్డుకు చెందిన వివిధ విభా గాల శాఖల కార్మికులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా నర్సిం హారావు మాట్లాడుతూ షెడ్డులోని ప్రతి సెక్షన్ కార్మి కులు సమష్టిగా బాధ్యతగా విధులు నిర్వర్తించాల న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో కింది స్థాయి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో షెడ్డు ఇన్‌చార్జి ఇమ్రాన్ హైమద్, కోదాటి దిలీప్, మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ టెక్నీషియన్ ఎండీ ఇక్బాల్, నార్లగిరి సంపత్, శంకర్, రఫీ, కార్తీక్, తులసీరావ్, నారాయణ, సతీశ్ పాల్గొన్నారు.

పంట మార్పిడితో ప్రయోజనాలు

ధర్మసాగర్, మే 19 : పంట మార్పిడితో ప్రయో జనాలు ఉంటాయని వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త జే భార్గవి అన్నారు. మండలంలోని క్యాతం పల్లిలో సోమవారం ఏవో రాజేశ్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా భార్గవి మాట్లాడుతూ పంటలు సాగు సమయంలో యూరియ వాడకం తగ్గించాలని సూచించారు. రైతు విత్తనాల కొనుగోలు సమయంలో తప్పకుండా రశీదు తీసుకోవాలన్నారు. అధికారుల సలహాలు పాటించాలని సూచించారు. డాక్టర్ అర్చన కుమారి, ఏఈవో జయశ్రీ, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో భరోసా

ఐనవోలు, మే 19 : ఆయిల్ పామ్ తోటల సాగు రైతుల భవిష్యత్‌కు భరోసాగా ఉంటుందని డివిజన్ హార్టికల్చర్ అధికారి సుస్మిత అన్నారు. మండలం లోని కక్కిరాలపల్లిలో ఉద్యానశాఖ, కేఎన్ బయోసై న్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైతులు వరంగటి కొమ్మాలు, చేరాలు ఆయిల్‌పామ్ తోటలను సోమవారం పరిశీలించారు. రైతులకు సాగుపై అవగాహన కల్పించారు. ఎరువుల వాడకం, నీటి యాజమాన్య పద్ధతులు, డ్రిప్ ద్వారా ఎరువులు పంపే విధానాన్ని తెపారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

ఆలయంలో పూజల్లో పాల్గొన్న పాడి కౌశిక్‌రెడ్డి

ఆలయ అభివృద్ధికి అండగా ఉంటా

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, మే 19 : ఆలయ అభివృద్ధికి అండగా ఉంటా నని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని గూడూరులో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించిన ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠాపన మహో